మెయిన్
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ
సంపుటి : 8
సంచిక : 154
పేజీలు : 3
సోమవారం 29 డిసెంబర్, 2025

కల్వరి శ్రేణి జలాంతర్గామిలో ప్రయాణించిన రాష్ట్రపతి

టి మీడియా, డిసెంబర్ 28,న్యూఢిల్లీ :
కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం ప్రయాణించారు. త్రివిధ దళాలకు సుప్రీం కమాండర్ కూడా అయిన రాష్ట్రపతి కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరం నుండి ఈ జలాంతర్గామిలో బయలుదేరారు. రాష్ట్రపతితో పాటు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి కూడా ఉన్నారు. కల్వరి శ్రేణి జలాంతర్గామిలో రాష్ట్రపతి ప్రయాణించడం ఇదే మొదటిసారి. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్వరి శ్రేణి సబ్‌మెరైన్‌లో ప్రయాణించారు.

వేల కోట్ల స్కిల్ ఇండియా కుంభకోణం

లేని యువతకు శిక్షణ ఇచ్చినట్టు రికార్డులు

దారితప్పిన కోట్లరూపాయల నిధులు

ఖమ్మం, సత్తుపల్లి నుండి బెంగుళూరు కులింకులు

టి మీడియా, డిసెంబర్ 28, ఢిల్లీ బ్యూరో:
ఒకే ఫోటోతో వేర్వేరు రాష్ట్రాల్లో వేలాది సర్టిఫికేషన్లు ఇలా ఒకటి కాదు రెండు కాదు కోట్లాదిమంది యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చినట్టు రికార్డులు సృష్టించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వారికి రూ.వేల కోట్ల సొమ్మును కూడా 'ఆధార్ సీడింగ్' ద్వారా అందచేశామని వివరణ ఇచ్చారు. కానీ అదంతా అబద్ధం.ఒకటి కాదు రెండు కాదు%%%.లక్షల సంఖ్యలో ఈ తరహా మోసాలతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేసుకొనేందుకు దొడ్డితోవ ఇది. తెలంగాణ , కర్నాటకలోను కుంభకోణం ఉంది. ఖమ్మం జిల్లా లోని ఖమ్మం నగరం,సత్తుపల్లి నుండిబెంగుళూరు కు నైపుణ్య శిక్షణ లింకులుటి మీడియా పరిశీలనలో బైటకు వచ్చింది . జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్ఎస్‌డీసీ)ల్లో ఆడిట్ నిర్వహిస్తున్న 'కాగ్'కు అక్కడ ఈ అవినీతికి సంబంధించిన క్లూ' దొరికింది. దాన్ని ఛేదించేందుకు అసోం, బీహార్, జార?ండ్, కేరళ, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్తాన్, యూపీ రాష్ట్రాల్లో సర్వేలు చేసింది. దీనిలో దేశ ప్రజలు విస్తుపోయే అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి.

దానికి కేంద్రప్రభుత్వం పెట్టిన పేరు 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' (పీఎంకేవీవై). ఈ స్కీం ద్వారా ఎవరి ఖాతాల్లోకి ఎన్ని నిధులు దారిమళ్లాయో లెక్కా పత్రం లేదు. స్వయంగా భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నిర్ధారించింది. వేల కోట్ల నిధుల దారిమళ్లింపును నిగ్గుతేల్చే పనిలో ఆ సంస్థ బిజీగా ఉంది. దేశవ్యాప్తంగా పీఎంకేవీవై వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పరిశీలిద్దాం.

స్కిల్ ఇండియా'లో భాగమైన ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) దేశ యువతకు నైపుణ్యాలు, ఉద్యోగాలు అందించడంలో తీవ్రంగా విఫలమైందని కాగ్ తాజా నివేదిక వెల్లడించింది. పీఎంకేవీవై కింద నమోదైన కోట్లాది మంది లబ్దిదారుల బ్యాంక్ ఖాతా వివరాలు, ఈమెయిల్ ఐడీలు, ఫోన్ నంబర్లు నకిలీగా ఉన్నాయనీ, ఒకే ఫొటోను వేర్వేరు రాష్ట్రాల్లో ఉపయోగించి వేల సంఖ్యలో సర్టిఫికెట్లు జారీ చేసినట్టు కాగ్ ఆడిట్‌లో గుర్తించింది. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి మంత్రిత్వ శాఖ, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్ఎస్‌డీసీ)ల్లో ఆడిట్ నిర్వహిస్తున్న 'కాగ్'కు అక్కడ ఈ అవినీతికి సంబంధించిన క్లూ' దొరికింది. దాన్ని ఛేదించేందుకు అసోం, బీహార్, జార?ండ్, కేరళ, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్తాన్, యూపీ రాష్ట్రాల్లో సర్వేలు చేసింది. దీనిలో దేశ ప్రజలు విస్తుపోయే అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి.

1 కోటి 10 లక్షల శిక్షణ ఇచ్చినట్టు సర్టిఫికెట్లు

కేంద్రంలోని మోడీ సర్కారు 2015లో పీఎంకేవీవైను తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా దేశ యువతను పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దుతామని సర్కారు ప్రకటించింది. ఇందులో భాగంగా 2015 నుంచి 2022 వరకు మూడు దశల్లో అమలైన ఈ పథకానికి- ప్రభుత్వం రూ.10,194 కోట్లను విడుదల చేసింది. అధికారిక లెక్కల ప్రకారం 1 కోటి 10 లక్షల మందికి స్కిల్ సర్టిఫికేషన్ ఇచ్చినట్టు పేర్కొంది. ఈ 'కీ'ని పట్టుకొని 'కాగ్' డొంకను కదిలించింది. దేశప్రజలు బిత్తరపోయే విషయాలు వెల్లడయ్యాయి.

నకిలీ బ్యాంకు ఖాతాలు

పీఎంకేవీవై 2.ఓ, 3.ఓ డేటాను కాగ్ ఆడిట్‌లో పరిశీలించినప్పుడు మొత్తం 95.90 లక్షల మంది లబ్దిదారుల్లో 90.66 లక్షల మంది (అంటే 94.53 శాతం) బ్యాంక్ ఖాతా వివరాలు సున్నాలుగా, ఖాళీగా, 'నల్', 'ఎన్.ఏ' (నాట్ అప్లికెబుల్)గా నమోదైనట్టు గుర్తించారు. అనేక చోట్ల బ్యాంకు ఖాతా నెంబర్ల స్థానంలో '11111111', '123456' వంటివి నమోదు చేసినట్టు 'కాగ్' గమనించింది. సర్టిఫికేషన్ అనంతరం రూ.500 చొప్పున ప్రోత్సాహకాన్ని లబ్దిదారులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి. కానీ అవేవీ జరగలేదని 'కాగ్' గుర్తించింది. ఇప్పుడు నిధులు ఎటు దారిమళ్లాయనే అంశంపై పరిశోధనను మొదలుపెట్టింది.

PMKVY
GOVERNMENT OF INDIA
MINISTRY OF SKILL DEVELOPMENT & ENTREPRENEURSHIP
N·S·D·C National Skill Development Corporation
Certificate
This is to certify that
Mr. Nitin Tomar S/O Surajpal Singh (AadhaarNo - 823100128063)
has successfully cleared the assessment for the role of
Customer Care Executive (Rel Centre) (QP No. - TEL/Q0101)
conforming to National Skill Qualifications Framework Level-4
Director Rahul Sharma, Chanchal Sharma
Date of Issuance 10-12-2015
SUREWIN QUALITY CERTIFICATION PRIVATE LTD
Lt Gen Dr. SP Kochhar (CEO, Telecom Sector Skill Council)
Telecom Sector Skill Council

డొంక తిరుగుడు సమాధానం ఇచ్చిన కేంద్రం

ఏంటివన్నీ%%%అని 'కాగ్' పీఎంకేవీవై పథకాన్ని అమలు చేస్తున్న కేంద్ర నైపుణ్య శిక్షణాభివృద్ధి శాఖను ప్రశ్నించింది. దానితో పాటు దీనికి అనుబంధంగా ఉన్న శాఖల నుంచీ వివరణ కోరింది. ఆయా మంత్రిత్వ శాఖలు ఇచ్చిన వివరణపై కాగ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసింది. బ్యాంకు ఖాతా వివరాలు తప్పనిసరి కాదనీ, ఆధార్-సీడింగ్ ద్వారా డబ్బులు జమ అవుతాయని ప్రభుత్వం వివరణ ఇవ్వడం మరిన్ని అనుమానాలను లేవనెత్తింది. లబ్దిదారుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించకపోవడంతో ఈ పథకం అమలులో పారదర్శకత, బాధ్యత రెండూ దెబ్బతిన్నాయని 'కాగ్' తన నివేదికలో పేర్కొంది.



టి మీడియా చేతికి లోని సత్తుపల్లి తయారి డేటా



నకిలీ డేటా..

ఖుశ్రీశ్రీఖజఱదీశ్రీస

బ్యాంకు వివరాలతో పాటు ఈమెయిల్స్, ఫోన్ నెంబర్ల సమాచారం లోనూ తీవ్ర లోపాలు బయటపడ్డాయి. వేలాది మంది లబ్దిదారుల ఈమెయిల్ ఐడీలు అసంపూర్తిగా ఉన్నాయి. abc@gmail. com, 123@gmail. com, 000000@gmail.com వంటివి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇక మొబైల్ నెంబర్లలో '1111111111', '1000000000' వంటి పునరావృత సంఖ్యలు ఉన్నాయి. మరికొన్ని ఫోన్ నెంబర్లయితే పది అంకెల కంటే తక్కువగా నమోదైనట్టు కాగ్ గుర్తించింది. ఇక 36.49 లక్షల మంది లబ్దిదారుల ఈమెయిల్ వివరాలను 'మైగ్రేటెడ్ డేటా'గా వదిలేశారు.

'4.ఓ'లోనూ మారని పరిస్థితి

గతేడాది అక్టోబర్ వరకు ఉన్న పీఎంకేవీవై '4.ఓ' డేటాలో కూడా 2.72 లక్షల 'నల్' ఈమెయిల్స్, 3.08 లక్షల పునరావృత ఈమెయిల్ ఐడీలు ఉన్నట్టు కాగ్ ఆడిట్ గుర్తించింది. కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఐటీ నియంత్రణలు పూర్తిగా అమలులోకి రాలేదని స్పష్టం చేసింది. అదే విధంగా ఒకే ఫొటోను వేర్వేరు రాష్ట్రాల్లోని బ్యాచ్‌లకు ఉపయోగించడం 'కాగ్' ఆడిట్‌ను మరింత కలవరపెట్టింది. ఉదాహరణకు బీహార్‌లోని గయా జిల్లాలో ఒక బ్యాచ్‌కు ఉపయోగించిన ఫొటో నే.. యూపీలోని బఖైచ్ జిల్లాలో మరో బ్యాచ్‌కు ఉపయోగించినట్టు గుర్తించారు. ఫోటోల మాయా జాలం దాదాపు అన్ని జిల్లాల్లోనూ జరిగింది. దీనితో ఈ పథకం అమలులో తీవ్రమైన నిబంధనల ఉల్లంఘన జరిగిందని 'కాగ్' నిర్ధారించింది.

శిక్షణా కేంద్రాలు, సంస్థలు మాయం

నీలిమా మూవింగ్ పిక్చర్స్ (ఎన్ఎంపీ) అనే సంస్థ ఎనిమిది రాష్ట్రాల్లో 33,493 మందికి సర్టిఫికేషన్లు ఇచ్చినట్టు రికార్డులున్నాయి. 'కాగ్' ఆడిట్ సమయానికి అసలు ఆ సంస్థే లేదు. బీహార్, ఒడిశా

మిగతా 3లో..

కాంగ్రెస్ భారతదేశ ఆత్మకు గొంతుక

- రాహుల్ గాంధీ పోస్టు

టి మీడియా, డిసెంబర్ 28,న్యూఢిల్లీ:
కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. దిల్లీలోని ఇందిరాభవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

"ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళులర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్?లో ఓ పోస్ట్ పెట్టారు.

దిగ్విజయ్ వ్యాఖ్యలకు శశిథరూర్ మద్దతు

మరోవైపు బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్?లకు ఉన్న సంస్థాగత బలాన్ని కొనియాడుతూ, కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందంటూ ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంతలోనే దిగ్విజయ్ వ్యాఖ్యలకు ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత శశిథరూర్ మద్దతు తెలిపారు. దిల్లీలోని ఇందిరా భవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో శశిథరూర్, దిగ్విజయ్ సింగ్ పక్క పక్కనే కూర్చొన్నారు. ఈ క్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా శశిథరూర్ సమాధానమిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతం కావాలి : శశిథరూర్

"మా సంస్థ (కాంగ్రెస్) బలోపేతం చేయాలి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నేను, దిగ్విజయ్ ఒకరితో

మిగతా 3లో..

అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్

- హైదరాబాద్ చేరుకున్న మాజీ సీఎం

టి మీడియా, డిసెంబర్ 28,హైదరాబాద్ బ్యూరో:
అసెంబ్లీకి హాజరు కావాలని బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్? నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈనెల 29వ తేదీన ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని అధికార పక్షం ఎలాంటి ఎజెండాను ఖరారు చేస్తుందో చూసి ముందుకు వెళదామని పార్టీ నేతలతో పేర్కొన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని ఫాంహౌస్? నుంచి హైదరాబాద్? బంజారాహిల్స్?లోని తన నివాసానికి మాజీ సీఎం చేరుకున్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేస్తామని కేసీఆర్? ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కేసీఆర్? ఇటీవల మీడియా సమావేశంలో కాంగ్రెస్? ప్రభుత్వంపై చేసిన విమర్శలకు సీఎం రేవంత్?రెడ్డి కూడా దీటుగానే బదులిచ్చారు. తనదైన శైలిలో ఆయన విమర్శలు గుప్పించారు. దీంతో బీఆర్?ఎస్?, కాంగ్రెస్? పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు హాట్? హాట్?గా ఉండే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది.

అయెధ్యలో సీఎం చంద్రబాబు పర్యటన

- సాదర స్వాగతం పలికినఆలయ అధికారులు

టీ మీడియా, డిసెంబర్ 28,అయోధ్య:
రెండేళ్లలో అయోధ్య రామ మందిరం దేశంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా అవతరిస్తుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. నేడు అయోధ్య రామాలయంలో బాలరాముడిని దర్శించుకున్న చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ నిర్మాణ విశేషాలను చంద్రబాబుకు నిర్వాహకులు వివరించారు.రామ జన్మభూమిలో రాముడిని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు చేసే భాగ్యం కలిగిందని సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీరాముని విలువలు, ఆదర్శాలు కాలాతీతమైనవని అవి అందరికీ శాశ్వతమైన పాఠాలని చెప్పారు. ఉత్తర?ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాలనపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అంతకుముందు అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు యూపీ, అయోధ్య దేవాలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.ఆధ్యాత్మిక హబ్‌గా అయోధ్య: మంచి పాలనను మనం రామరాజ్యంతో పోల్చుతూ ఉంటామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కొనియాడారు. ఏ ప్రభుత్వానికి అయినా అది బెంచ్ మార్క్?నని సీఎం అభిప్రాయపడ్డారు. అద్భుతమైన ఈ ఆలయం నిర్మాణంలో భాగస్వాములైన అందరినీ అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఇది చారిత్రక ఆలయమని గుర్తు చేశారు. భారత ఆధ్యాత్మిక హబ్‌గా భవిష్యత్?లో అయోధ్య మారనుందని సీఎం చంద్రబాబు తెలియజేశారు.

రతన్ టాటాకు చంద్రబాబు నివాళులు

మరోవైపు రతన్ టాటా జయంతి సందర్భంగా ఆయన స్మృతికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. రతన్ టాటా దూరదృష్టి గల పారిశ్రామికవేత్త, కరుణతో కూడిన నాయకుడంటూ గుర్తు చేసుకున్నారు. రతన్ టాటా వ్యాపారంలో నాణ్యతను, సేవలో నిబద్ధతను జీవితాంతం ప్రతిబింబించిన మహనీయుడని కొనియాడారు. నిజాయితీ, వినయం, సామాజిక బాధ్యతల పట్ల ఆయన చూపిన అంకితభావం తరతరాలకు ప్రేరణగా

మిగతా 3లో..

మధిర సర్వతోముఖాభివృద్ధికి కార్యాచరణ

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- జీం2 పద్ధతిలో నిరుపేదలకు ఇండ్లు

టీ మీడియా, డిసెంబర్ 28, మధిర (ఖమ్మం):
మధిర పట్టణ సర్వతోముఖాభివృద్ధికి పటిష్ట కార్యాచరణతో వేగవంతంగా పనులు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సిఎం ఆదివారం మధిర పట్టణంలో 3 కోట్ల అంచనా వ్యయంతో మధిర మున్సిపాలిటి నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి బ్రిటిష్ పాలనలో ప్రజలు అల్లాడుతున్న సమయంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ

మిగతా 3లో..

పాలమూరు-రంగారెడ్డి'కి మరో రూ.25 వేల కోట్లు

- ప్రాజెక్టు పూర్తయ్యేలోగా మరింత పెరిగే ఛాన్స్

టి మీడియా, డిసెంబర్ 28,హైదరాబాద్ బ్యూరో :

12 లక్షల 30 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం భారీగానే ఖర్చుచేయాల్సి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. పంపుహౌస్‌లు, రిజర్వాయర్లు ఓ కొలిక్కి వచ్చినా ప్రధాన పనుల్లో ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పనులు వేగవంతం చేస్తేనే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోగలమని నీటిపారుదల శాఖ పేర్కొంది.

అంచనా ప్రకారం మరో రూ.25 వేల కోట్లు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరివ్వాలంటే రాష్ట్రప్రభుత్వం సుమారు మరో రూ.25 వేల కోట్లు ఖర్చు ఉంటుందని నీటిపారుదలశాఖ అంచనావేస్తోంది. పంపుహౌస్‌లు, రిజర్వాయర్లు కొలిక్కివచ్చినా ప్రధానపనుల్లో ఇంకా కొన్నిపెండింగ్‌లో ఉన్నాయి. ప్రధాన కాల్వలు పూర్తి సహా డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ పనులు జరగాల్సి ఉంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల అంచనా వ్యయం రూ.56 వేల కోట్లు కాగా ఈనెల మొదటివారం వరకు రూ.32వేల 67 కోట్లు ఖర్చుచేశారు. అందులో 2023 వరకు బీఆర్?ఎస్? ప్రభుత్వం రూ.26 వేల 472 కోట్లు ఖర్చు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్లలో కేవలం రూ.5వేల 595 కోట్లు చెల్లించారు. మిగిలిన పనులు పూర్తిచేసేందుకు మరో రూ.25వేల కోట్లు అవసరమని నీటిపారుదల శాఖ అంచనా వేసింది. ఒప్పందం ప్రకారం పెరిగిన ధరలను నిర్మాణ సంస్థలకు చెల్లించాల్సి ఉన్నందున ప్రాజెక్టు పూర్తయ్యేలోగా ఆ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. 40వేల ఎకరాలు సేకరించి, 4,111 కుటుంబాలకు పునరావాసం : శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి 60 రోజుల్లో 90 టీఎంసీలని ఎత్తిపోసి ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని 12.3 లక్షల ఎకరాల ఆయకట్టుకి నీరందించాలని ప్రాజెక్టు లక్ష్యంగా పెట్టుకున్నారు 2015 జూన్‌లో రూ.35వేల 200 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతిచ్చిన ప్రభుత్వం పంపుహౌస్‌లు, రిజర్వాయర్లు, ప్రధానకాల్వ పనులని 18 ప్యాకేజీలుగా విభజించి గుత్తేదారులకి అప్పగించింది. పనులు, రిజర్వాయర్లలో ముంపు ప్రాంతంకోసం 40వేల ఎకరాలు సేకరించడం సహా 4వేల111 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని ప్రతిపాదించారు. పూర్తిస్థాయిలో మోటార్లు, పంపులకు మరో రెండేళ్లు : శ్రీశైలం నుంచి నార్లాపూర్ రిజర్వాయర్‌కు నీటిని మళ్లించేందుకు అప్రోచ్‌ఛానల్, పంపుహౌస్‌లు రిజర్వాయర్ల నిర్మాణం కొలిక్కి వచ్చాయి. నార్లాపూర్ నుంచి ఏదులకు నీటిని మళ్లించే కాలువ పని ఇంకా పూర్తి కాలేదు. ఇదే ప్రధాన అడ్డంకిగా ఉంది. ఇప్పటికే అనేకసార్లు గడువు పొడిగించగా డిసెంబరు నాటికి పని పూర్తిచేస్తామని చెప్పినా ఇంకా సమయంపట్టే అవకాశం ఉందని సంబంధితవర్గాలు తెలిపాయి. నార్లాపూర్ పంపుహౌస్‌లో9 పంపులు, మోటార్లు అమర్చాల్సి ఉండగా నాలుగింటికి ట్రయల్‌రన్ చేశారు. మిగిలిన 3 పంపుహౌస్‌లలో ఒక దాంట్లో ఐదు, మరోదానిలో మూడు పంపులు అమర్చారు. నాలుగో పంపుహౌస్‌లో రెండు అమర్చడం దాదాపు పూర్తైంది. నార్లాపూర్-ఏదుల మధ్య కాలువ పనిపూర్తయితేనే శ్రీశైలం నుంచి నీటిని మళ్లించడానికి అవకాశం ఉంటుందని తాగునీటి అవసరాలకి వినియోగించుకోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. నిధుల విడుదలలో జాప్యం వల్ల పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. అన్ని పంపుహౌస్‌లలో పూర్తిస్థాయిలో మోటార్లు, పంపులు అమర్చేందుకు మరో రెండేళ్లు పట్టే అవకాశం ఉందని ఇంజినీరింగ్ వర్గాలు పేర్కొన్నాయి. ఇది రైతుల ప్రయోజనాల కోసం : 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే నాటికి ఈ ప్రాజెక్టుపై రూ.26,472 కోట్లు ఖర్చు చేశారు ప్రధాన పనుల్లో కొన్ని ఓదశకు రాగా, 2023 సెప్టెంబరులో అప్పటి భారాస ప్రభుత్వం ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసింది. కానీ దిగువన పనులు పెండింగ్‌లో ఉండటంతో పథకం కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా మిగిలిన పనులు అంచనావేసి నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేసేలా గుత్తేదారులపై ఒత్తిడి తేవడం, గడువు పొడిగించినా పనులుచేయనివారిపై చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ వర్గాలు సూచిస్తున్నాయి. అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచితేనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రయోజనాలు రైతులకు అందుతాయని అభిప్రాయపడుతున్నాయి.

అలిపిరి మెట్లమార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

టి మీడియా, డిసెంబర్ 28,తిరుమల:

శ్రీవారి యాత్రికుల సౌకర్యార్థం టీటీడీ అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను నేడు ప్రారంభించింది. తిరుమల అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ఏర్పాటు చేసిన ఈ ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనానికి మెట్ల మార్గంలో వచ్చే యాత్రికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ టీటీడీ, అపోలో వైద్యులతో పాటు శిక్షణ పొందిన పారామెడికల్ బృందం సేవలందిస్తుందని తెలిపారు. ఈసీజీ యంత్రం, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్, నెబ్యులైజర్‌తో పాటు అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.

మణిపూర్‌లో ఇద్దరు అరెస్ట్

టి మీడియా, డిసెంబర్ 28,ఇంఫాల్ :

మణిపూర్‌లోని ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. వారి నుండి ఆయుధాలు, మందు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రెబంట క్షేత్రిమయుమ్ అనే వ్యక్తిని మపాన్ ప్రాంతంలోని అతని నివాసం నుండి శనివారం అదుపులోకి తీసుకున్నామని అన్నారు. అతని నుండి 9 ఎంఎం పిస్టల్‌తో పాటు 18 కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తంగ్జామ్ ఖునౌ ప్రాంతం నుండి అరిబామ్ గునీంద్రో శర్మను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. వివిధ కాలిబర్‌ల 13 కాట్రిడ్జ్‌లు మరియు మూడు ఖాళీ 12-బోర్ కాట్రిడ్జ్ షెల్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

యాఫ్ ద్వారానే యూరియా అమ్మకాలు - ఏవో

టీ మీడియా, డిసెంబర్ 28, సింగరేణి (కారేపల్లి) :

రైతులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు నివారించటానికి యూరియా పంపిణిని ప్రభుత్వం యాఫ్ ద్వారా పంపిణికి సమాయత్తం అవుతుందని సింగరేణి మండల వ్యవసాయాధికారి బీ.అశోక్‌కుమార్ తెలిపారు. ఆదివారం సింగరేణి మండల డీలర్లతో టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈసమావేశంలో ఏవో మాట్లాడుతూ యూరియా యాఫ్ పై రైతులకు అవగాహన కల్పించటానికి వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పురుగుమందులు, ఎరువుల దుకాణాల వద్ద తప్పనిసరిగా వాలంటీర్లను ఏర్పాటు చేసి రైతులకు యాఫ్‌పై అవగాహన కల్పించాలని డీలర్లను ఆదేశించారు. సింగరేణి మండలంలో ప్రైవేటు డీలర్ల వద్ద,సోసైటీ ఆధ్వర్యంలోని కారేపల్లి, సీతారాంపురం, మాధారం, గేటుకారేపల్లి సబ్ సెంటర్లలో యూరియా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

తెలంగాణ పోలీస్ శాఖలో భారీ మార్పులు

మూడు కమిషనరేట్ల పరిధిలో కొత్త జోన్లు ఇవే

టి మీడియా, డిసెంబర్ 28,హైదరాబాద్ బ్యూరో :

తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇటీవల జరిగిన జీహెచ్‌ఎంసీ పునర్విభజన నేపథ్యంలో మూడు కమిషనరేట్‌లలో మార్పులు చేశారు. మొత్తం మూడు కమీషనరేట్‌లను 12 జోన్లుగా విభజించారు. అందులో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆరు జోన్లు, రాచకొండ పరిధిలో మూడు జోన్లు, సైబరాబాద్ పరిధిలో మూడు జోన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న శంషాబాద్ రాజేంద్రనగర్ జోన్లు ఇకపై హైదరాబాద్ కమిషనరేట్‌లో భాగం కానుంది. ఇప్పటివరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లాలో పోలీస్ జిల్లా ఎస్పీగా మార్చారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. షాద్‌నగర్ చేవెళ్ల మహేశ్వరం జోన్‌ను కలుపుతూ నూతన కమిషనరేట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

హైదరాబాద్ కమిషనరేట్‌లో..

పోలీస్ కమిషనరేట్ల మార్పులో భాగంగా శంషాబాద్ జోన్ కొత్తగా హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలో కలిపారు. దీంతోపాటు రాజేంద్రనగర్ జోన్ కూడా ఈ కమిషనరేట్లో కలిపారు. దీంతో గోల్కొండ జోన్, చార్మినార్ జోన్ ఖైరతాబాద్ జోన్, రాజేంద్రనగర్ జోన్, సికింద్రాబాద్ జోన్, శంషాబాద్ జోన్లు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్న ప్రధాన నాలుగు జో తో కలిపి మరో రెండు జోన్లు పెరగడంతో హైదరాబాద్ కమిషనరేట్ పరిధి మరింత పెరగనుంది.

సైబరాబాద్ కమిషనరేట్‌లో..

మరోవైపు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో కూడా భారీగా మార్పులు జరిగాయి. ఈ కమిషనరేట్ పరిధిలో శేర్లింగంపల్లి కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు ఉండగా మొయినాబాద్ నుంచి పటాన్‌చెరు వరకు షేర్ లింగంపల్లి జోన్‌లో కలిపారు. మాదాపూర్‌లో కూకట్‌పల్లి జోన్లో కలిపారు. కుత్బుల్లాపూర్ యధాతథంగా ఉంది.

రాచకొండ కమిషనరేట్..

ఇక రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎల్బీనగర్ మల్కాజ్‌గిరి ఉప్పల్ జోన్‌లు ఉన్నాయి. ఇంతకుముందు ఈ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లా ప్రాంతాలను యాదాద్రి జిల్లా ఎస్పీ పరిధిలోకి మార్చారు. మరోవైపు మహేశ్వరం జోన్ షాద్ నగర్ చేవెళ్ల జోన్లను కలుపుతూ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌గా ఏర్పాటు చేసినందుకు కసరత్తు జరుగుతుంది.

పర్మిషన్ లేని రైస్ మిల్లుకు బియ్యం సరఫరా

టీ మీడియా ,డిసెంబర్ 28, పెబ్బేరు:



ఆదివారంవనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామ శివారులోని ప్రారంభం కాని మారుతి ఆగ్రో లిమిటెడ్ రైస్ మిల్లులో మూడు లారీల లోడ్ తో ధాన్యాన్ని ఆదివారం అక్రమంగా తీసుకువచ్చి దంపు చేస్తున్నారు వనపర్తి సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్ మౌఖిక ఆదేశాల ప్రకారమే పర్మిషన్ లేని రైస్ మిల్లుకు ట్రక్ షీట్లు లేకుండా పెబ్బేరు సింగిల్ విండో ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని పంపినట్లు సమాచారం సేకరించడం జరిగింది.

కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 28 ,పెబ్బేరు:

ఆదివారంబనియాధిపురం గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 28-12-1885 బ్రిటిష్ అధికారి ఏవో హ్యూమ్ స్థాపించారని భారత జాతీయ కాంగ్రెస్ భారతదేశంలోని పురాతన రాజకీయ పార్టీ అని బ్రిటిష్ పాలనలో భారతీయుల గొంతుకున వినిపించడానికి కాంగ్రెస్ పార్టీ ఒక వేదికగా ప్రారంభమైందని 1947 స్వాతంత్రం అనంతరం స్వతంత్ర భారత్ కు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహిస్తూ దేశంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని ప్రగతి పథాన నడిపించిందని దేశంలో ఇందిరమ్మ ఇల్లు పేదలకు సన్నబియ్యం ఇస్తూ పేదల పక్షాన నిలుస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అట్టి కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికలలో గెలిపించుకుంటూ రాష్ట్ర దేశాభివృద్ధిలో పాటుపడాలని కార్యకర్తలకు నాయకులు పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్ కోరి నరేందర్ కురుమన్న వార్డు మెంబర్ బొగ్గుల భరత్ శ్యాంసుందర్ బొగ్గుల సురేష్ మారమని నాగన్న మేకల రాముడు గుడిసె మహేష్ గుడిసె రామకృష్ణ, గుడిసె చందు బుచ్చిబాబు అంజి మారమని గోవిందు, వనం బాలరాజు ఎండి షాలు మారమని మోహన్ జిక్కి విష్ణు గుమ్మడి అంజన్న వనం రాముడు గుడిసె బిసన్న తదితరులు పాల్గొన్నారు.

ఏంఎల్‌ఏ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

- సెంట్రల్ లైటింగ్, రోడ్డువెడల్పు ప్రారంభం

టీ మీడియా, డిసెంబర్ 28, అశ్వాపురం:

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి అశ్వాపురం లో డివైడర్ల వలన రోడ్డు బాగా లేకపోవడం ధూళి. దుమ్మ. వలన ప్రజలకు జరుగుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువెళ్ళుట వలన ఆర్ అండ్ బి అధికారులకు చెర వాణి లో శాసనసభ్యుల ఆదేశం తో ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ కార్యక్రమాలు మొదలైనందుకు పాయం వెంకటేశ్వర్లు కి. ఆర్ అండ్ బి అధికారులకు అశ్వాపురం గ్రామపంచాయతీ తరపున సర్పంచ్ బానోత్ సదర్ లాల్. ఉప సర్పంచ్ పూరి తుళ్లూరి ప్రకాష్ రావు ప్రకాష్ రావు కృతజ్ఞతలు తెలియజేసినారు.

యూరియ యాప్ పై డీలర్లు, ఏఈఓ లకు అవగాహన

టి మీడియా, డిసెంబర్ 28, ఇనుగుర్తి /నెల్లికుదురు:

యూరియ యాప్ ద్వారా విక్రయంపై నెల్లికుదురు ఇనుగుర్తి మండల ఎరువుల డీలర్లకు,ఏ ఈ ఓ లకు సంయుక్తంగా నెల్లికుదురు రైతు వేదికలో ఆదివారం ఏవో భూక్య మహేందర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆదేశానుసారం సోమవారం నుండి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల అమ్మకాలు చేపట్టాలని దానికనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రైతులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. బుకింగ్ చేసుకున్న రైతులకే ఎరువులు సరఫరా చేయాలని ఎటువంటి లింకులు పెట్టకుండా ఇవ్వాలని సూచించారు. యూరియ బుకింగ్ లో రైతులకు యువత సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

ఆదాయ మార్గాలు అభివృద్ధికి ప్రణాళికలు

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

టి మీడియా, డిసెంబర్ 28,సత్తుపల్లి:

ఆదాయ మార్గాలు పెంచుకొని గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం సత్తుపల్లి మండలం గంగారంలో ఇంటిగ్రేటెడ్ పంచాయతీ ఆఫీస్ కు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి 1964 ప్రాంతంలోనే సత్తుపల్లి మండలం కిష్టారం, గంగారంలో హై స్కూల్ నిర్మాణ పనులు జరిగాయని, సత్తుపల్లి నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తీసుకొచ్చిన కీర్తిని కాపాడుకుంటూ అంతకంటే ఎక్కువ కీర్తి సత్తుపల్లికి వచ్చేలా పని చేశానని తెలిపారు. శ్రీరామచంద్ర స్వామి దయతో గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరుకుంటున్నాయని అన్నారు. జనవరి తర్వాత 34 నిమిషాలలో గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా ఖమ్మంకు చేరుకుంటామని మంత్రి తెలిపారు. ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దుగా సత్తుపల్లి ఉందని, అన్ని మండలాలకు దగ్గరలో ఉండేటట్లు సెంటర్ పాయింట్ చూసి కల్లూరు డివిజన్ చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామపంచాయతీ ఆదాయాలు పెంచుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. సత్తుపల్లి ప్రాంతానికి పూర్వం నుంచి మంచి పేరు ఉందని ఆ పేరును కాపాడుకోవాలని, నిబద్ధతతో రాజకీయాల్లో పని చేస్తే ఎక్కువ కాలం మనుగడ ఉంటుందని, రాజకీయాల్లో క్యారెక్టర్ దెబ్బ తింటే ఎంత డబ్బు ఉన్న ఓడిపోతామని మంత్రి తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్ర, తెలంగాణ ఎస్ఐల ఆత్మీయ కలయిక

టి మీడియా, డిసెంబర్ 28,కడియం:

సర్వసాధారణంగా ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ కలయికలు జరుపుకోవడం సర్వ సాధారణమైన విషయం. ఇందుకు భిన్నంగా ఎక్కడెక్కడో పుట్టి ఎక్కడెక్కడో చదువుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో(2009 బ్యాచ్ ఎస్సైలు) 1140 మంది ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కాగా ఆదివారం కడియం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వారంతా కలుసుకుని సందడి చేశారు. బేగంపేట సీఐ.జి శ్రీనివాస్. పలువురు.సీఐ.లు.ఆధ్వర్యంలో జరిగింది ఈసందర్భంగా..వారు. మాట్లాడుతూ. ఈ.కలయికల్లో వారంతా ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకుంటూ, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, తామంతా గత 15 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కలుసుకుంటున్నామని మా బ్యాచ్ లో ఎవరికైన వృత్తి పరంగా గాని, కుటుంబ పరంగా గాని ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పరస్పరం సహకరించుకుంటున్నామని ఇందుకోసం ఇప్పటివరకు రెండున్నర కోట్ల వరకు హెచ్చించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో పోలీసు కుటుంబాల అభ్యున్నతికి మా వంతు సహకారం అందించడానికి నిశ్చయించామని విధులలో మరణించిన. అధికారుల కుటుంబాలకు. మేము అండగా ఉంటూ. వాళ్ల యోగక్షేమాలు.ఎలాంటి ఇబ్బంది లేకుండా. అన్ని విధాలా సహకారాలు అందిస్తామని.తెలిపారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్ కు ఘన సన్మానం

టీ మీడియా, డిసెంబర్ 28, సింగరేణి (కారేపల్లి):

సింగరేణి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఎస్సీ రిజర్వేషన్ ప్రాతిపదికన స్థానిక సంస్థ ఎన్నికల్లో అప్పయిగూడెం సర్పంచ్ గా దళిత బిడ్డ దండు ప్రవీణ్, కారేపల్లి 6వ, వార్డు మెంబర్ ఆదేర్ల అంజయ్య గెలుపొందడంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన ఎస్సీ రిజర్వేషన్ ప్రాదిపాదికన అవకాశం దక్కడంతో గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ పదవి దక్కడం అరుదైన గౌరవం అని, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరులు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తిప్పారపు నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు రాయల శ్రీనివాస్, మండల నాయకులు ఆదేర్ల రామారావు, చింతల శ్రీను, కాంపాటి రవి, దుపెల్లి శ్రీనివాస్, మెట్టు బాబు, దూడ అర్జున్ రావు, సతీష్, అశోక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామం చేరుకున్న మావోయిస్టు అగ్ర నేత

- పాక హనుమంతు భౌతిక కాయం

టి మీడియా, డిసెంబర్ 28,నల్లగొండ :

మావోయిస్టు అగ్ర నేత పాక హనుమంతు భౌతిక కాయంఆదివారం ఆయన స్వస్థలం నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చేరుకుంది. లోని ఆయన స్వగృహానికి చేరుకుంది. పాక హనుమంతు అంతిమ యాత్రలో మునుగోడు మాజీ శాసనసభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, వందలాది మంది కమ్యూనిస్ట్ అభిమానులు, ఉద్యకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా, ఒడిశా రాష్ట్రం కంధమల్ జిల్లా అడవుల్లో బుధవారం చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు సీనియర్ నేత, కేంద్ర కమిటీ సభ్యుడు హన్మంతు అలియాస్ గణేశ్ ఉయికే(69) మృతిచెందారు. కంధమల్-గంజామ్ జిల్లాల సరిహద్దు చకపాడా సమీపంలోని రంభా ఫారెస్ట్ రేంజ్ పరిధిలో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో హన్మంతుతోపాటు మరో ముగ్గురు మావోయిస్టులు కూడా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

డిగ్రీలో ఉండగానే ఉద్యమంలోకి..

పాక పాపమ్మ-చంద్రయ్య దంపతులకు 1961లో హన్మంతు జన్మించారు. ఆయనకు ముగ్గురు చెల్లెండ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. తల్లిదండ్రులిద్దరూ చనిపోవడంతో పుల్లెంలలో ఆయన పుట్టిన ఇల్లు పడావు పడింది. ఆయన ఒక సోదరుడు నల్లగొండలో నివాసం ఉంటుండగా సోదరీమణులు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. హన్మంతు నల్లగొండలోని నాగార్జున డిగ్రీ కాలేజీలో డిగ్రీ బీఎస్సీ కోర్సు చదివారు. డిగ్రీ రెండవ సంవత్సరంలో ఉండగానే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడై పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు. 1982లో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతుండగా రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) అధ్యక్షుడిగా పనిచేశారు. అదే సమయంలో కాలేజీలో ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నేతలతో జరిగిన విద్యార్థి సంఘాల గొడవల్లో హన్మంతు కీలక పాత్ర వహించినట్లు తెలిసింది. ఈ క్రమంలో 1980లో నల్లగొండలో జరిగిన ఏబీవీపీ నేత ఏచూరి శ్రీనివాస హత్య కేసులో నిందితుడిగా ఉన్నారు. అప్పటినుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయి అప్పటి పీపుల్స్‌వార్ ఉద్యమంలో చేరి వెనుదిరిగి చూడలేదు. మావోయిస్టు పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా, రాష్ట్ర స్థాయి నేతగా పేరొందారు. నాలుగున్నర దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో ఎన్నో ప్రధాన ఘట్టాల్లో కీలక పాత్ర పోషించారు.

బీజాపూర్ జాతీయ రహదారి పనులువేగం

- 50 శాతం మేర పూర్తి
- 2018 నుంచి ఎదురుచూస్తున్న రోడ్డు

టి మీడియా, డిసెంబర్ 28,హైదరాబాద్ బ్యూరో:

బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. 2018లోనే ఈ రోడ్డు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినా జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో కేసు కారణంగా ఇన్నాళ్లు పనులు ప్రారంభం కాలేదు. ఏడాదిన్నరలోగా రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని చకచకా చేస్తున్నారు. తెలంగాణ పోలీసు అకాడమీ వద్ద ఉన్న ఔటర్ రింగు రోడ్డు నుంచి మొయినాబాద్, చేవెళ్ల మీదుగా మన్నెగూడ వరకు బీజాపూర్ రహదారి విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. 46 కి.మీ. రహదారిని నాలుగు వరుసలుగా 60 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్నారు.

కేంద్రం నుంచి రూ.956 కోట్లు నిధులు

ఈ రోడ్డు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.956 కోట్లు నిధులు కేటాయించింది. చేవెళ్ల, మొయినాబాద్ పట్టణాల్లో బైపాస్ రహదారిని నిర్మిస్తున్నారు. 8 నెలల క్రితమే బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించగా, దాదాపు 50 శాతం మేర పనులు పూర్తి కావచ్చాయి. నవంబరు 3న చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో 19 మంది మరణించడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

దారి పొడవునా 15 అండర్‌పాస్‌లు

చిలుకూరు జంక్షన్, భాస్కర్ మెడికల్ కళాశాల, సురంగల్‌రోడ్డు, కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, తోల్కట్ట, ముడిమ్యాల, పల్గుట్ట, చేవెళ్ల బైపాస్ ప్రారంభం, షాద్‌నగర్ రోడ్డు, దామరగిద్ద, మిర్జాగూడ, చిట్టంపల్లి, కండ్లపల్లి, మిర్జాపూర్ వద్ద 15 అండర్‌పాస్‌లు ఉంటాయి.

2018లో కేంద్రం జాతీయ రహదారిగా గుర్తింపు

హైదరాబాద్ నుంచి కర్ణాటక రాష్ట్రాన్ని కలుపుతూ నిర్మించిన బీజాపూర్ రోడ్డును వాహనాల రద్దీకి అనుగుణంగా విస్తరిస్తున్నారు. అంతర్రాష్ట్ర రహదారిగా ఉండగా, కేంద్రం జాతీయ రహదారిగా గుర్తిస్తూ 2018లో ఎన్‌హెచ్-163 కేటాయించింది. ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న మర్రిచెట్లు తొలగించొద్దంటూ ఓ ఎన్జీవో సంస్థ చెన్నైలోని జాతీయ హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించడంతో పనులకు బ్రేక్ పడింది. మర్రిచెట్లకు హాని కలగకుండా ప్రభుత్వం అలైన్‌మెంట్‌లో మార్పులు చేయడంతో కోర్టు రోడ్డు పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది.

ఐదేళ్లలో 720 ప్రమాదాలు, 211 మంది మృతి

గత కొన్నేళ్లలో ఈ హైదరాబాద్?-బీజాపూర్? జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు భారీగా పెరిగినా, రోడ్డు విస్తరణకు నోచుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలకు, విషాదాలకు దారి తీస్తోంది. 69 కిలోమీటర్ల దూరం, ఐదేళ్లలో 720 ప్రమాదాలు, 211 మంది మృతి, 737 మంది క్షతగాత్రులు. ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న వారు వేలల్లో ఉన్నారు. ఇది హైదరాబాద్? - బీజాపూర్? (విజయపుర) జాతీయ రహదారి రక్తచరిత్ర. ఇప్పుడు ఈ రహదారి పనులు జరగడంతో ప్రయాణికులకు కాస్త ఊరట లభిస్తుంది.

అందుకే ఆలస్యం

అయితే ఈ విస్తరణ పనులకు ఆది నుంది ఆటంకాలు ఎదురయ్యాయి. ఈ మార్గంలో పలువురు ప్రముఖుల స్థలాలు, ఫాంహౌస్?లు ఉన్నాయి. మరోవైపు ఈ మార్గం పక్కన 900కి పైగా మర్రి చెట్లు ఉన్నాయని, వాటిని కొట్టేస్తే పర్యావరణపరమైన ఇబ్బందులు తలెత్తుతాయంటూ కొందరు ఎన్జీటీని ఆశ్రయించడంతో స్టే విధించింది. మర్రి చెట్లను తొలగించాల్సి వస్తే రీలొకేట్? చేస్తామని, పర్యావరణానికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. దాంతో ఎన్జీటీ స్టేను ఎత్తివేసింది. అందుకే పనులు చేపట్టేందుకు మార్గం సుగమమైంది.

కేరళలో బిజెపి ఎదుగుదలను సులభతరం చేస్తున్న కాంగ్రెస్

- సీఎం విజయన్

టి మీడియా, డిసెంబర్ 28,తిరువనంతపురం :

రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలను కాంగ్రెస్ సులభతరం చేస్తోందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. ఇటీవలి రాజకీయ పరిణామాలపై త్రిసూర్ జిల్లాలోని మట్టత్తూర్ పంచాయితీలో ఆదివారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సంస్థాగత క్షీణత బిజెపికి మార్గంగా మారిందని అన్నారు. మట్టత్తూర్‌లో ఎనిమిది మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు తమ పార్టీకి రాజీనామా చేసి, బిజెపితో చేతులు కలిపారని అన్నారు. అధ్యక్ష పదవికోసం స్వతంత్ర అభ్యర్థికి మద్దతు ఇచ్చారని అన్నారు. స్థానిక సంస్థల్లో ఎల్‌డిఎఫ్‌కి అధికారం లేకుండా చేశారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖర్చుతో బిజెపి అత్యధికంగా లాభపడిందని పేర్కొన్నారు. "మట్టనూర్ మోడల్" లౌకిక, ప్రగతిశీల కేరళకు కొత్తదని అన్నారు. అరుచణా ప్రదేశ్‌లో ఇదే ప్రహసనం కొనసాగిందని, ముఖ్యమంత్రితో సహా 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 43 మందిపార్టీని వీడి బిజెపిలో చేరారని విజయన్ పేర్కొన్నారు. 2019లో గోవాలో, ఆ తర్వాత 2021లో పుదుచ్చేరిలో మళ్లీ అరుణాచల్ ప్రదేశ్ మోడల్‌ను పునరావృతం చేసిందని, 2019లో గోవాలో కాంగ్రెస్ పార్టీ బిజెపిలో పూర్తిగా విలీనమైందని అన్నారు. పుదుచ్చేరిలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని బిజెపి బేరసారాలు నిర్వహించిందని, కాంగ్రెస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేరళలో ఈ నమూనాను పునరావృతం చేసేందుకు బిజెపి యత్నిస్తోందని, మట్టనూర్ కేవలం నమూనా మాత్రమేనని అన్నారు. గ్రామ పంచాయితీలో ఎల్‌డిఎఫ్ పాలనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ బిజెపితో జత కట్టింది. ఒక్కదెబ్బకి, కేరళలో కాంగ్రెస్ బిజెపికి లంగిపోయేలా చేసిందని అన్నారు. మట్టనూర్ కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు.ఎన్నుకోబడిన కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపిలోకి ఫిరాయించడం త్వరలో ఒక ప్రవాహంలా మారుతుందని సూచించారు. కాంగ్రెస్‌కు వేసిన బిజెపికి వేసిన ఓటుగా స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్‌ను కొనుగోలు చేయగల వస్తువుగా బిజెపి భావిస్తోందని అన్నారు. ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆర్‌ఎస్‌ఎస్‌లోకి చేర్చుకోవడం ద్వారా ప్రజల తీర్పుని దెబ్బతీయవచ్చని బిజెపి చూస్తోందని హెచ్చరించారు.

క్రీస్తు జయంతి జూబ్లీ ముగింపు వేడుకలు

టి మీడియా, డిసెంబర్ 28,ఖమ్మం :

కరుణగిరిలో ఆదివారం సాయంత్రం మూడు గంటల నుండి క్రీస్తు జయంతి జూబ్లీ ముగింపు వేడుకలు ప్రారంభమయ్యాయి . ఖమ్మం ఉమ్మడి జిల్లా నుండి హాజరుఐన మత గురువులు . ప్రత్యేక ప్రార్థనలు కోసం ముస్తుబు చేసిన కరుణగిరి పుణ్యక్షేత్రం . క్రీస్తు ప్రభువు భూలోకానికి వచ్చి 2025 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా క్రైస్తవ మత పెద్ద ఆయన పోపు ఈ సంవత్సరానిని జూబ్లీ సంవత్సరముగా ప్రకటించి సంవత్సరం మొత్తం వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చిన దానిలో భాగంగా ప్రపంచం మొత్తం ఈ వేడుకలను నిర్వహించినది . ప్రపంచం మొత్తం ఈ వేడుకలను క్రైస్తవ సోదరులు నిర్వహించినారు . ఇందుకోసం ఈ సంవత్సరం కాలం వివిధ విభాగాలు వేడుకలను నిర్వహించినారు . క్రైస్తవ గురువులు, మటకన్యలు బ్రదర్లు మహిళలు , యువత , గృహస్థ క్రైస్తవులు , లిజన్ ఆఫ్ మేరీ అనేక విభాగాలు ఈ యొక్క వేడుకలను నిర్వహించి ఈ ముగింపు వేడుకలకు సిద్ధపడినారు . ఈ ప్రత్యేక ప్రార్థనలు ప్రపంచంలో ప్రపంచంలో లో శాంతి , సమాధానాలు కలిగి ఉండాలని , సమాజంలో హింసలకు తావు లేకుండా యుద్ధాలు , కరువులు లేకుండా ప్రజలంతా సోదర భావన తో కక్షలు , అసూయ ద్వేషాలు , లేకుండా గడపాలని , వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని ప్రత్యేక ప్రార్థనలు , సమిష్టి దివ్య పూజ నిర్వహించటం జరుగుతుంది . ఈ సందర్భంగా క్రైస్తవ సర్పంచులుగా , ఉప సర్పంచులుగా గెలిచిన వారిని 25 సంవత్సరములు గా ఉపదేశులు గా సేవలందించిన వారికి ఘన సన్మానము చేసినారు . విశ్వ ఈ కార్యక్రమ అధినేతగా ఖమ్మం నేత్రాసన పీఠాధిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ సాగిలి ప్రకాష్ నిర్వహించినారు . వీరితోపాటు ముఖ్యులైన ఫాదర్ లు ఐజాక్ , ఫాదర్ సురేష్ , ఫాదర్ విజయ్ ఫాదర్ కొమ్ము అంతోని ఫాదర్ జార్నీస్ ఫాదర్ కొమరవెల్లి జోసెఫ్ , వికార్ జనరల్ తప్పట శౌరి , వివిధ చర్చిలకు సంబంధించిన ప్రతినిధులు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . అనంతరము సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు.

హత్య కేసులో నిందితుడు రిమాండ్

టీ మీడియా, డిసెంబర్ 28, సింగరేణి (కారేపల్లి) :

కారేపల్లి మండలం రూప్లాతండా కు చెందిన భూక్యా హరిదాస్ కొంతకాలం క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆ కేసు కు సంబంధించి పోలీసులు అదే గ్రామానికి చెందిన నిందితుడు గుగులోత్ శంకర్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ చేసినట్టు సింగరేణి సీఐ నూనావత్ సాగర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధింఛి ఆదివారం సిఐ మాట్లాడుతూ భూక్యా హరిదాసు మృతి కేసులో పూర్తి స్థాయి విచారణ అనంతరం నిందితుడు గుగులోత్ శంకర్ ను రిమాండ్ చేసి, ఖమ్మం జైలుకు తరలించినట్లు తెలిపారు.

సర్పంచ్‌లను సన్మానించిన చేపల సొసైటీ

టీ మీడియా, డిసెంబర్ 28, సింగరేణి (కారేపల్లి) :

కారేపల్లి మండల పరిధిలోని గేటుకారేపల్లి, రేగులగూడెం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పూసం ఎల్లయ్య, వీసం మోతీ వీరస్వామి లను మత్స్యసహకార సంఘాల సభ్యులు ఆదివారం సన్మానించారు. ఈసందర్భంగా సీనియర్ మత్ససహకార సంఘ సభ్యులు తోటకూరి సుధాకర్ మాట్లాడుతూ మత్స్యసహకార సంఘం సభ్యులకు సర్పంచ్‌లు అన్ని విధాల సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈసం ఐలయ్య, భూక్య బంగి, భూక్యా చిట్టిబాబు, పిట్టల వెంకటేశ్వర్లు, మాడె సత్యనారాయణ, రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, నూతలపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ భారతదేశ ఆత్మకు గొంతుక

(మొదటిపేజీ తరువాయి...)

ఒకరం మాట్లాడుకుంటాం. మేము స్నేహితులం. ఇది కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవం. మన విశేషమైన చరిత్రను, దేశానికి పార్టీ చేసిన సేవలను మనం గుర్తుచేసుకునే రోజు" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు.

బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తైంది. 1885 ఐఎన్?సీ మొదటి సమావేశం నుంచి ఈ పార్టీ దేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో, రాజకీయ పరిణామంలో ఒక మూలస్తంభంగా నిలిచింది. ఈ సందర్భంగా ఈ రోజు ఇందిరాభవన్?లో స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు జరిగాయి" అని ఎక్స్?లో శశిథరూర్ పోస్ట్ చేశారు.

అసలేంటి వివాదం?

శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చెందిన పాత ఫొటోను దిగ్విజయ్ సింగ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆరెఎస్ఎస్?లో సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా మోదీ ఎదిగిన విధానాన్ని ఆయన ప్రశంసించారు. ఇది బీజేపీ, ఆర్ఎస్ఎస్?కు ఉన్న సంస్థాగతమైన శక్తి అని కొనియాడారు. దీంతో వివాదం చెలరేగింది. హస్తం పార్టీ నేతలు ఆయనపై మండిపడ్డారు. అయితే ఈ విషయంపై దిగ్విజయ్ ఆదివారం యూటర్న్ తీసుకున్నారు. శనివారం నాటి తన వ్యాఖ్యలపై స్పందించమని విలేకరులు అడిగినప్పుడు, ప్రతి సంస్థకు బలోపేతం అవసరమని అన్నారు.

'ఆ పోస్టును బీజేపీ వక్రీకరిస్తోంది'

ఇదిలా ఉండగా, కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాతే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిగ్విజయ్ పోస్ట్ ఉద్దేశాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని తాను భావిస్తున్నానని అన్నారు. ద్వేషాన్ని వ్యాప్తి చేసే, మహాత్మా గాంధీని చంపిన గాడ్సే నుంచి ప్రేరణ పొందే సంఘ్ నుంచి తాము ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. బ్రిటిష్ పాలకుల అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాటం చేసిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చిందని తెలిపారు. తాము ఎవరి నుంచీ ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదని, బదులుగా ఇతరులు తమ నుంచి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. మరోవైపు, తమ పార్టీ మూలాలు చాలా బలంగా ఉన్నాయని, వాటిని ఎప్పటికీ తుడిచిపెట్టలేరని కాంగ్రెస్ నేత రాజీవ్ శుక్లా అభిప్రాయపడ్డారు.

అభిమానుల కోసం సినిమాలు వదిలేస్తున్నా

- నటుడు, టివికె అధ్యక్షుడు విజయ్

టి మీడియా, డిసెంబర్ 28, చెన్నై :

అభిమానుల కోసం సినిమాలను వదిలివేస్తున్నట్లు ప్రముఖ నటుడు విజయ్ ప్రకటించారు. ఇటీవల ఆయన తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. శనివారం కౌలాలంపూర్‌లో నిర్వహించిన 'జన నాయగన్' సినిమా ఆడియో లాంచ్ వేడుకలో అభిమానుల సమక్షంలో విజయ్ ఈ ప్రకటన చేశారు. "నాకోసం ఎంతో మంది అభిమానులు థియేటర్‌కి వచ్చి సినిమాలు చూశారు. రానున్న 30 ఏళ్లు వారి కోసం నేను నిలబడతాను. అభిమానులకు సేవ చేసేందుకు సినిమాల నుండి తప్పుకుంటున్నాను" అని ప్రకటించారు. "సినిమాల్లోకి వచ్చిన మొదటి రోజు నుండి అన్ని రకాల విమర్శలను ఎదుర్కొన్నాను. అది పాత కథ. కానీ నా అభిమానులు మొదటి నుండి నాకు అండగా నిలిచారు. చిన్న ఇల్లు కట్టుకోవాలనుకున్నాను, కానీ నాకు మీరు ఒక ప్యాలెస్‌ను ఇచ్చారు. అందుకే నాకు అండగా నిలిచిన అభిమానుల కోసం వారికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఈ విజయ్ కృతజ్ఞతలతో రుణం తీర్చుకుంటాడు" అంటూ కొంత భావోద్వేగానికి గురయ్యారు. "జీవితంలో విజయం సాధించాలనుకుంటే.. నీకెప్పుడూ మంచి స్నేహితులే అవసరం ఉండకపోవచ్చు. నీకు బలమైన శత్రువు అవసరం. నీ శత్రువు ఎంత బలంగా ఉంటే నువ్వు అంత స్ట్రాంగ్‌గా ఉంటావ్. నువ్వు చేసేది చిన్న సాయమైనా భవిష్యత్తులో అది ఉపయోగపడుతుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దు. బాధ పెట్టవద్దు " అని అభిమానులకు సూచించారుఈ సందర్భంగా జన నాయగన్' సినిమా బృందంపై విజయ్ ప్రశంసలు కురిపించారు. సంగీత దర్శకుడు అనిరుధ్ ఎప్పుడు కావాలంటే అప్పుడు సాంగ్స్, నేపథ్య సంగీతం ఇస్తుంటారని, అందుకే ఆయన్ను 'మ్యూజికల్ డిపార్ట్‌మెంటల్ స్టోర్' అని పిలుస్తుంటానని అన్నారు. హెచ్.వినోద్ సామాజిక బాధ్యత కలిగిన దర్శకుడని, ఇటువంటి మంచి సినిమాతో మా కాంబినేషన్ సెట్ అవడం ఆనందం కలిగించిందని అన్నారు. ఈ సినిమాలో మమితా బైజు పాత్ర అందరికీ గుర్తుండిపోతుందని అన్నారు. సాధారణంగా హీరో-హీరోయిన్స్ మధ్య కెమిస్ట్రీ ఉంటుందని, కానీ తన విషయంలో మాత్రం హీరోయిన్ స్థానంలో ప్రకాశ్‌రాజ్ ఉంటారని అన్నారు. 'ఖిల్లి' (2004) సినిమా నుండి తమ ప్రయాణం కొనసాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అభిమానులతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. ఈ ఆడియో లాంచ్‌కి సుమారు 90,000 మంది హాజరయ్యారు. 'జన నాయగన్' సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది.

పాశమైలారం అగ్నిప్రమాదం

- సిగాచి ఇండస్ట్రీస్ సీఈఓ అరెస్ట్

టీ మీడియా, డిసెంబర్ 28,హైదరాబాద్:

సంగారెడ్డిలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సిగాచి ఇండస్ట్రీస్ కంపెనీ యూనిట్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం కేసులో ఆ సంస్థ సీఈఓ అమిత్‌రాజ్ సిన్హాను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. జూన్ 30న పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంలలో 54 మంది కార్మికులు మరణించారు. భారీ అగ్నిప్రమాదం కారణంగా కర్మాగారం ప్రాంగణంలో డజన్ల కొద్దీ కార్మికులు చిక్కుకుపోయారు.ప్రాథమిక విచారణలో యాజమాన్యం నిర్లక్ష్యం, పారిశ్రామిక భద్రతా చర్యలలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు తేలింది. భద్రతా ఉల్లంఘనలు, నిర్లక్ష్యానికి సంబంధించిన వివిధ సెక్షన్ల కింద అధికారులు సిగాచి ఇండస్ట్రీస్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ విపత్తుకు దారితీసిన వైఫల్యాలకు బాధ్యులైన వ్యక్తులందరినీ గుర్తించడానికి దర్యాప్తు కొనసాగుతోంది.

విజయవంతమైన కూచిపూడి సాంస్కృతిక కార్యక్రమాలు

టీ మీడియా, డిసెంబర్ 28,మధిర :

పట్టణంలోని సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఆదివారం సాయంత్రం ధనుర్మాసఉత్సవాలలో భాగంగామధిరకళా సాధనృత్యకళానికేతన్ని ర్వాహకులునాగరాజు ఆధ్వర్యంలోలిచిన్నారు లచేకూచిపూడి, భరతనాట్యం, భక్తి పాటల నృత్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమదైన శైలిలో వివిధ రకాల భక్తి పాటలకు నృత్యాలు చేసి చూపరులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు.అనంతరం చిన్నారులకు రుషిత సెల్ పాయింట్,ఎలక్ట్రానిక్స్ అండ్ ఫర్నిచర్ షాప్ అధినేత నరసింహారావు ఆధ్వర్యంలో మేమంటోలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జనార్దనా చార్యులు,నారాయణ చార్యులు,మహిళా భక్తులు కళా సాధన నృత్య గురువులు మహేశ్వరి,ఇంచార్జ్ సింధు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మధిర సర్వతోముఖాభివృద్ధికి కార్యాచరణ

(మొదటిపేజీ తరువాయి...)

1885 డిసెంబర్ 28న ఇదే రోజు బొంబాయిలో 86 మంది సభ్యులతో ఆవిర్భవించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నాడు మధిర పట్టణ ప్రజలకు పౌర సేవలు అందించే మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి నేడు భూమిపూజ చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. పట్టణ ప్రజల అవసరాలను తీర్చేందుకు స్థానిక మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు అధికారులు పని చేయాలని అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన అనేక యోధులకు మధిర ప్రాంతం ఆశ్రయం కల్పించిందని అన్నారు. ఆనాడు వందే మాతరం గీతాన్ని బహిష్కరిస్తే సవాల్ విసిరి నిజాం పోలీసులకు ధీటుగా నిలబడి మధిర ప్రాంతంలో మూడు రంగుల జాతీయ జెండాను మహా యోధులు సర్దార్ జమలాపురం కేశవరావు ఎగుర వేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. గ్రంథాలయ ఉద్యమం, ఆంధ్ర మహా సభల ఉద్యమానికి మధిర పట్టణం కేంద్రంగా నిలిచిందని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్ట్రానికి జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా, అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ యాక్షన్ ఫలితంగా సెప్టెంబర్ 17, 1948న స్వేచ్ఛా వాయువులు లభించాయని అన్నారు.

మధిర నగర విస్తరణ కోసం ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు తయారు చేస్తున్నామని, దీని నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం నిధులు కేటాయించామని డిప్యూటీ సీఎం తెలిపారు. పట్టణంలో పటిష్టత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులలో నాణ్యత లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత తవ్విన రోడ్ల పునరుద్ధరణ చేస్తామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కలెక్టర్ రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని తెలిపారు. పట్టణం లో వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా ఉండాలంటే వరద నీటి కాల్వలను ప్రత్యేకంగా డిజైన్ చేసి కట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో పట్టణంలో నూతన ఇండ్లు కాలనీల నిర్మాణానికి అనుమతులు ఇచ్చే సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. భారీ వర్షాల సమయంలో విద్యుత్ అంతరాయం రాకుండా ఉండేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇల్లు లేని పట్టణంలోనీ నిరుపేదల కోసం జీం2 పద్ధతిలో ఇండ్లు నిర్మించి పేదలకు అందజేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర పట్టణంలో వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ప్రస్తుతం కోర్టు నడుస్తుందని తెలిసి, దీనిని పరిశీలించి వెంటనే ప్రత్యేక భవన మంజూరు చేశామని ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని అన్నారు. మధిర మార్కెట్ యార్డులో కూడా అవసరమైన సంస్కరణలు చేపట్టామని, చుట్టుపక్కల గ్రామాల రైతులు పండించే కూరగాయలు, పప్పు దినుసులు, ఇతర పంటలు విక్రయించేందుకు ప్రత్యేకంగా రైతు బజార్ పున:రుద్ధరిస్తున్నామని అన్నారు.పిల్లలకు ఉజ్వలభవిష్యత్తు అందించేందుకు విద్య చాలా కీలకమని మధిర పట్టణంలో డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, హై స్కూల్ భవనాలను ప్రత్యేకంగా మంజూరు చేసామని అన్నారు. నైపుణ్యతతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని గమనించి మధిర పట్టణంలో ఐటిఐ, ఏటిసీ సెంటర్ ను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

ప్రభుత్వ నియామకాల కోసం సిద్ధమవుతున్న యువత కోసం ప్రతి శాసనసభ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ నుంచి మంచి నైపుణ్యం కలిగిన అధ్యాపకులు ఆన్ లైన్ పద్ధతి ద్వారా మన విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించి మంచి కోచింగ్ అందిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మధిర ప్రాంతానికి రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం మధిర, ఎర్రుపాలెం ప్రాంతాలలో పారిశ్రామిక పార్కులను మంజూరు చేశామని అన్నారు. పారిశ్రామిక పార్కు లలో విద్యుత్తు, నీరు, అంతర్గత రోడ్లు అవసరమైన స్థలం అందుబాటులో పెట్టామని, ఉత్సాహం కలిగిన యువత ఎవరైనా పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. పట్టణంలో ఉన్న మహిళా సంఘాలకు కూడా మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, మహిళలు వ్యాపార రంగంలో ఎదిగేందుకు అవసరమైన శిక్షణ అందించేందుకు ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు కు కూడా చర్యలు తీసుకున్నామని అన్నారు. పెద్ద చెరువు, జమలా పురం టెంపుల్, పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.మధిర పట్టణం సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు అవుతుందని, ఏపీ రాజధాని కూడా మనకు సమీపంలోనే ఉందని, రైల్వే ట్రాక్ కూడా అందుబాటులో ఉండటంతో పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, దీనిని రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధికి వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి వేగంగా అభివృద్ధి చెందుతున్న మధిర పట్టణంలో ప్రజలకు మరింత మెరుగ్గా పురపాలక సేవలు అందించేందుకు మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మిస్తున్నామని ఇందులో మున్సిపల్ చైర్మన్ చాంబర్, కౌన్సిల్ సమావేశాలకు ఒక హాల్, మున్సిపల్ కమీషనర్, వివిధ విభాగాల సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లతో పురపాలక కార్యాలయం డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు.పురపాలక కార్యాలయ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర పట్టణంలో మౌళిక వసతుల కల్పనపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి సారించారని, పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్ ను మంజూరు చేశారని కలెక్టర్ తెలిపార